స్వతంత్ర అభ్యర్థి విజయానికి సహకరించండి

టిడిపి మండల అధ్యక్షుడు పూర్ణచందర్రావు.

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 22న పాడేరు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్న తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి విజయానికి ప్రజలందరూ సహకరించాలని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణంతో కలిసి మండలంలోని తమ్మంగుల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలను సందర్శించిన ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న ఈశ్వరి విజయానికి తోడ్పడాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో తెదేపా బలోపేతానికి కృషి చేశారని, ఆమెను నేడు ఆ పార్టీ ఘోరంగా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన నేరుగా తమను సంప్రదిస్తే ఈశ్వరి సూచనలతో ఆ సమస్యలకు పరిష్కార మార్గం చూస్తామని భరోసానిచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందితే స్వరాజ్య పాలనకు ఆమె శ్రీకారం చేపట్టనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

'మాతృభూమి' ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని కొండిబ పంచాయితీ సింగర్భ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం నాడు దమకు గ్రామీణ వైద్యులు మాతృభూమి సేవా సంఘం అరకు జిల్లా ఇంచార్జ్ కరకవలస నగేష్, స్థానిక చర్చి పాస్టర్ మోజేష్ సింగర్భ గ్రామ పెద్దలు, యువత సంయుక్త ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగును. విమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మాతృభూమి సేవా సంఘం తరపున సాలూరు గిరిజన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన పసుమర్తి నగేష్ కుమార్ కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని దమకు గ్రామీణ వైద్యులు కరకవలస నగేష్, స్థానిక పాస్టర్ మోజేష్ తెలిపారు. ఈ యొక్క స్వచ్ఛంద ఉచిత సేవా కార్యక్రమాలను ఆయా ప్రాంతాల నుంచి వచ్చి రోగులు ఉపయోగించుకోవాలని తెలియపరిచారు. కార్యక్రమంలో కొండివ పంచాయితీ యూత్ ప్రెసిడెంట్ మూర్తి, గ్రామ పెద్ద మనుషులు మోహన్ రావు పాల్గొన్నారు.

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిలో రమేష్‌నాయుడు సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-జీ.కే.వీధి : మండలం వంచుల జెర్రెల మొండిగడ్డ పంచాయతీ పరిధి గ్రామాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లో వెంకటరమేష్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అవి అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిస్తే ప్రజలు ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు. ఎన్డీఏ కూటమిలో మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఆవశ్యకతను మీ కుటుంబాలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ క్రృష్ణరావు,జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం.బాలరాజు సర్పంచ్ బుజ్జిబాబు పాడేరు కూటమి సమన్వరకమిటీ సభ్యులు అడపా నర్సింహమూర్తినాయుడు, రామక్రిష్ణ, చిరంజీవి. జనసేన నాయకులు, బి.జె.పి.నాయకులు, తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన కాఫీ తోటలు... లబోదిబోమటున్న రైతులు

నష్టపరిహారం చెల్లించి తమను అన్నివిధాల ఆదుకోవాలంటూ ఆవేదన

విశాలాంధ్ర-చింతపల్లి : తమకు జీవనాధారమైన కాఫీ తోటలు అగ్నికి ఆహుతి అవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని ఎర్రబొమ్మల పంచాయతీ బోయలగూడెం గ్రామానికి చెందిన కాఫీ రైతులు గగ్గోలు పెడుతున్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 10వ తారీఖున అర్ధరాత్రి తమకు జీవనాధారం అయినటువంటి సుమారు 21 ఎకరాల కాఫీ తోటలు అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు. ఆ కాఫీ తోటల మీదే ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబాలన్నీ నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయన్నారు. అగ్నికి ఆహుతైన కాఫీ తోటలే తమకు జీవనాధారమని, ప్రతి ఏటా ఫలసాయాన్ని ఇచ్చే కాఫీ తోటలు అర్ధరాత్రి సమయంలో అగ్నికి ఆహుతి కావడంతో తీవ్రంగా నష్టపోయామన్నారు. ఫలసాయాన్ని ఇచ్చి ఆదుకునే 21 ఎకరాల కాఫీ తోటలను కోల్పోయామని, ప్రభుత్వము, ఐటీడిఏ స్పందించి తమకు నష్ట పరిహారం చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని, అదే క్రమంలో మరలా కాఫీ తోటలు పెంచుకునేందుకు ఆర్థికంగా చేయూతను అందించాలని దగ్ధమైన కాఫీ తోటలకు సంబంధించిన రైతులు కోరుతున్నారు.

బాలుడు కనబడుటలేదంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలోగల కోట్నాపల్లి గ్రామానికి చెందిన తాంగుల జస్వంత్(15) ఆదివారం సాయంత్రం నుంచి కనబడుటలేదు. తండ్రి కొండబాబు ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం సాయంకాలం పాడేరులో ఉన్న పిన్ని వాళ్ళ ఇంట్లో నుండి తిరిగి ఊరు కు బయలుదేరిన జశ్వంత్ కనిపించ కుండా పోయాడనీ కొద్ది రోజుల నుంచి మతిస్థిమితం సరిగలేదని ఆయన తెలిపారు. 5 అడుగులు ఎత్తు ఉంటాడని ఆచూకీ తెలి సిన వెంటనే 9347619636, 94939 42847 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని తండ్రి కోరారు.

అనంతగిరిలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-అనంతగిరి : మండుతున్న ఎండల నేపథ్యంలో వడగల్పు ఎక్కువగా వేస్తాయని వాతావరణాల విపత్తుల శాఖ ప్రభుత్వాలు హెచ్చరికలతో అనంతగిరి మండల కేంద్రం స్థానిక బస్ స్టాప్ వద్ద పంచాయితీ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు స్థానిక సిపిఎం సర్పంచ్ సోమ్మెల, రూతు పంచాయతీ సెక్రెటరీ డిడిఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ రూతు మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందని ఈ నేపథ్యంలో వడగాల్పు కూడా వీసె అవకాశం ఉన్నట్లు అధికారులు ప్రభుత్వ యంత్రాంగం పలు జాగ్రత్తలు సలహా సూచనలు ప్రజలకు అందించాలని పిలుపు ఉందని అందుకు ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప వేరే పనుల నిమిత్తం బయటకు పగలు సమయంలో వెళ్ళవద్దని వెళ్ళినప్పుడు రుమాల్ లేదా టోపీ ధరించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శెట్టి బాలకృష్ణ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్, నాగులు ఉప సర్పంచ్ పి, అర్జున్ వార్డు మెంబర్ చిటం , వెంకటరావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నైట్ సర్వీసులు రద్దు

విశాలాంధ్ర-సీలేరు : ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో సీలేరు మీదుగా నడిచే నైట్ సర్వీసులను రద్దు చేసినట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. విశాఖపట్నం, భద్రాచలం నుండి సీలేరు మీదుగా నడిచే అన్ని నైట్ హాల్ట్ సర్వీసులను రద్దు చేయడం జరిగిందన్నారు. మరలా ఈ నెల 17న ఈ బస్సులను పునరుద్ధిస్తామని తెలిపారు.

కూటమితోనే అభివృద్ధి

విశాలాంధ్ర-అనంతగిరి.. కూటమి ప్రభుత్వం తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అరకు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పాంగి రాజారావు అన్నారు మండలంలో గల పినకోట పెద్దకోట జీనపాడు కి వర్ల పంచాయతీల పరిధిలో గల పలుమార్ముల గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించి గిరిజనులతో మమేకమయ్యారు అయ్యా గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఆరా తీసిన ఆయన వైకాపాలనలో అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయతీల అభివృద్ధి లేకుండా చేసిందని చెప్పినాయన కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపిస్తే గిరిజన గ్రామాల రూపురేఖలు మారుస్తామని చెప్పారు ఐదేళ్లలో రాష్ట్రం గిరిజన ప్రాంతాల సైతం అంధకారంలో కి వెళ్లిపోయాయని అభివృద్ధి మాచ్చుకైన కనిపించడం లేదని చెప్పారు ఈ కార్యక్రమంలో పైనంపాడు ఎంపీటీసీ సభ్యుడు తమన్న తెదేపా మండల అధ్యక్షులు బుజ్జి బాబు కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం, నగదు అక్రమంగా తరలిస్తే జైలు శిక్ష తప్పదు

ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సన్యాసి

విశాలాంధ్ర-చింతపల్లి : ఎన్నికల నియమావళిని తూచ తప్పకుండా పాటించాలని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి డి సన్యాసి అన్నారు. అల్లూరి జిల్లా ఫ్లయింగ్ స్కాడ్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు ఎన్నికల ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏఎస్ఐ బి అప్పారావు ఆధ్వర్యంలో మండలంలోని లోతుగెడ్డ జంక్షన్, లోతుగెడ్డ, కొర్రుబయలు, లంబసింగి, తాజంగి, హనుమాన్ జంక్షన్ వంటి ముఖ్య కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి మైదాన ప్రాంతాల నుంచి మన్య ప్రాంతానికి నగదు, మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే కఠిన శిక్ష విధించడం జరుగుతుందన్నారు. అదేక్రమంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, ఫోటోగ్రాఫర్ ఎం సునీల్ అన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-జీకేవీధి : మండలంలోని పెదవలస గ్రామపంచాయతీ పరిధిలో గల రంపులు గ్రామంలో స్థానిక సర్పంచ్ కృష్ణ రావు ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ బోయిన కుమారి, మాట్లాడుతూ గ్రామస్తులతో మమేకమై మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, అవ్వ తాతలకు వృద్ధాప్య పెన్షన్ ఇంటి వద్దకే వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాశ విశ్వేశ్వర రాజు, అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనూజ రాణి అభ్యర్థులను ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు పెదవలస గ్రామ పంచాయతీ ప్రజానీకమంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు సప్పగెడ్డ ఆనంద్, కంకిపాట్టి వీరేంద్ర ప్రసాద్, మొట్టడం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కంకిపాట్టి గిరి ప్రసాద్, సచివాలయం కన్వీనర్లు సిరిబల రామారావువైసీపీ సీనియర్ నాయకులు కె. శ్రీరాములు, కె. శరభన్నపడాల్, కంకిపాట్టి శంకర్, స్థానిక గ్రామస్తులు వివిధ శాఖల ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

అరకు పార్లమెంటు సిపిఎం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర-జీ.కే.వీధి : అరుకు పార్లమెంటు సిపిఎం ఎంపి అభ్యర్థి పాసిపెంట అప్పలనర్సయ్య గెలిపించాలని కోరుతూ పెదవలసలో కొర్ర బాలయ్య అధ్యక్షతన కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి గాలి కొండ ఎం పిటిసి, బుజ్జి బాబు హాజరై గిరిజనుల హక్కులు, చట్టాలు రిజర్వేషన్ కోసం నిరంతరం ముందు ఉండి పోరాటాలు చేస్తున్న అప్పలనర్సయ్య గెలిపించి పార్లమెంటు కి పంపిస్తే గిరిజన హక్కులు చట్టాలకి రక్షణగా ఉంటాడని అన్నారు. అప్పలనర్సయ్య ,గత 26సంవత్సరాలుగా విద్యార్థులు సమస్యలు పరిష్కారం కోసం ప్రారంభించిన పోరాటం నేటికీ ఆగకుండా ప్రజల సమస్యలు తన సమస్యలుగా భావించి ఉద్యమం చేస్తున్న, అప్పలనర్సయ్య గెలిపించడానికి కార్యకర్తలు గ్రామగ్రామాన వెళ్లి ఓటర్లుకి చెప్పి వారి అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రంకి వేసి గెలిపించాలని అదేవిధంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సత్యనారాయణ పరమేష్, బాబు రావు, చిట్టిబాబు కోటేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో 68శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-దేవీపట్నం : శుక్రవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సుమారు 22మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 16మంది పాస్ అయి 68శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఇందులో 938 మార్కులతో గొర్రెపూడి లక్ష్మీ ప్రశాంతి కళాశాల విద్యార్థినీ విద్యార్థులలో ప్రథమంగా నిలిచింది. లక్ష్మీ ప్రశాంతిని కళాశాల యాజమాన్యంతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

జెకెఎస్ ఆధ్వర్యంలో ఆదివాసీ గ్రామాల్లో వెలుగులు

విశాలాంధ్ర-బెలగాం : స్థానిక స్వచ్ఛంద సంస్థ జన కళ్యాణ సమాఖ్య (జెకెఎస్) ఆధ్వర్యంలో సిగ్నిఫై ఇన్నో వేషన్ ఇండియా లిమిటెడ్ (ఫిలిప్స్) వారి సహాయ సహకారాలతో కొమ రాడ మండలం అంకుళ్లవలస, కోన వలస, మసిమండ, పుడేసు, బూర్జ వలస, సరుగుడుగూడ పార్వతీ పురం మండలం శివందొర వలస, కొత్తవూరు, వెలగవలస, జిల్లేడువలస, డోకిశీల, కొసరవాని వలస 61 గ్రామాలలో సుమారు 700 వీధి లైట్లు అమర్చడం జరిగినది. ఈ వీధిలైట్లు ప్రభావ వంతమైన సామర్థ్యం కలిగి తక్కువ విద్యుత్ ఆదాతో ఎక్కువ కాంతిని ప్రసరింపబడే విధంగా రూపొందించ బడినదని జెకెఎస్ సెక్రటరీ నిథిల్ వర్గీస్ తెలిపారు. అదే విధంగా స్థానిక సర్పంచ్లు, సంబంధిత గ్రామస్థుల వారి వారి అభిప్రాయాలు తెలియచేస్తూ ఈ వీధి లైట్ల వలన యింతకు ముందు కంటే మాయొక్క నిజ జీవితంలో దైనందిన కార్యక్రమాలకు అనువుగా ఉంటుందనీ, మారుమూల పల్లెలు ఐనప్పటికీ, పట్టణాలకు దీటుగా వెలుతురు ఉన్నదనీ, యిప్పుడు మా జీవితాలలో ఆనందం చోటు చేసుకుందనీ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రుల యందు పాఠశాల పిల్లల చదువుకు మరియు పశువులు, కోళ్ళ అడవి జంతువుల బారిన పడకుండా రక్షణ కల్పించుటకు దోహదపడుతుందనే విషయాన్ని వ్యక్త పరిచారు. ఇంతటి మహత్తర కార్యక్రమం చేసి, మా ఆదివాసీ గ్రామాలలో వెలుగును ప్రసరించిన జెకెఎస్ వారికి, సిగ్నిఫై ఇన్నోవేషన్ ఇండియా లిమిటెడ్ (ఫిలిప్స్) వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 80శాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ దాలినాయుడు తెలిపారు. శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో తమ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఏ స్వాతి 879 మార్కులు, ఒకేషనల్ గ్రూపులో సిఈటి విద్యార్థి అఖిల్ 894 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రథమసంవత్సరం ఫలితాలలో 77శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపుకు చెందిన టి కిరణ్మయి 407మార్కులు, ఒకేషనల్ గ్రూపులో ఎమ్ అండ్ ఏటి విద్యార్థి సాయికుమార్ 421 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సిబ్బంది అభినందించారు కళాశాలలో మంచి ఫలితాలు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : సాధారణ ఎన్నికల నిర్వహణలో లోపాలు, నిర్లక్ష్యం లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు శిక్షణను సద్వినియోగం చేసుకోని సమర్థంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్వతీపురం నియోజకవర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఎన్నికల ప్రక్రియలో పాటించ వలసిన ప్రవర్తనా నియమావళి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధులు నిర్వహన తదితర అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఎన్నికల్లో భాగస్వామ్యం అయినందుకు చిత్తశుద్ధితో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తానని భావించి ఎటువంటి ఆరోపణలు లేకుండా స్వేచ్ఛగా ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టర్ అధికారులు కీలకమని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఎన్నికలు సక్రమంగా జరిగేందుకు ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షణలో పూర్తి స్థాయిలో నివృత్తి చేసుకోవాలని అన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని స్ట్రాంగ్ రూములో ఈవిఎంలు భద్రపరిచే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నడుచుకోవాలని అతిక్రమించిన, నిర్లక్ష్యం చూపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం రిటర్నింగ్ అధికారి కే. హేమలత, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైడేతోనే దోమల నివారణ సాధ్యం

మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-గరుగుబిల్లి : దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను నిర్మూలించడం డ్రైడే తోనే సాధ్యమని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి.జగన్ మోహన రావు స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన చినగుడబలో డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు గుర్తించి అందులో దోమల లార్వా ఏమైనా వృద్ధి చేందుతుందా అని పరిశీలించారు.వీది కాల్వల్లో గ్రీన్ అంబాసిడర్స్ చెత్త తీయడాన్ని పరిశీలించారు.ప్రతీ ఇంటి వద్ద చెత్త తొట్టెను వినియోగించేలా చర్యలు చేపట్టాలని అక్కడ పంచాయతీ సెక్రటరీకి సూచించారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఇంటి అవాసాలలో మరియు కాలువల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే అక్కడ దోమలు వృద్ధి చెందుతాయని,వాటి ద్వారా మలేరియా,డెంగ్యూ జ్వరాలు,పలు రోగాలు ప్రబలుతాయని, ఆ నీటి నిల్వలను గుర్తించి దోమల వృద్ధిని నిర్మూలించడమే ధ్యేయంగా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం ప్రతీవారం సిబ్బంది సమన్వయంతో చేపట్టడం జరుగుతుందని అవగాహన కల్పిస్తూ ప్రజలందరూ డ్రైడే పాటించాలని కోరారు. డ్రైడే వివరాలు సంబంధిత వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్‌లో అదే రోజు ఆన్లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి జ్వర లక్షణాలున్నవారిని గుర్తించాలన్నారు. మందులు, నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు పి.శిరీష, డి. దిలీప్ కుమార్, వైద్య సిబ్బంది మౌనిక, ఈశ్వరమ్మ,ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ

నవజీవన్ ప్యూర్ చిల్డ్రన్ హాస్టల్ బ్రాంచ్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : పేద మహిళలు వారి ఇళ్లల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారి కోసం నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ ఉంటుంది అని బ్రాంచ్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు తెలియజేశారు. శుక్రవారం సాలూరు పట్టణం నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్లో చిక్కాల చిన్నమ్మ ఆధర్యంలో వితంతు మహిళలకు ఉచిత నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ మహిళలకు ప్రతినెల రెండో శుక్రవారం 35 మందికి అన్న లక్ష్మీ స్కీం పేరుతో ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 10 కేజీలు బియ్యం, కేజీ పప్పు, కేజీ నూనె, పంచదార, ఉప్పు, టీపొడి, కారం, సబ్బు, పేస్టు, అందిస్తున్నా మన్నారు. హెడ్ ఆఫీస్ నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.శ్రీధర్ ఆచార్యవారి ఆర్థిక సహాయంతో మహిళ లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే 16 బ్రాంచ్లకు పంపిణీ చేయిస్తున్నారు. గత 8 సంవత్సరాలు అందరి సహాయ సహకారంతో ఎంతోమందికి మా వంతు సహాయ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు.

గ్రామాల్లో హెల్త్‌వెల్నెస్ కేంద్రాలను డీఎంఓ తనిఖీ

విశాలాంధ్ర - బెలగాం/బలిజిపేట : ఆరోగ్య కార్యక్రమాల వివరాలు పక్కగా నమోదు చేసి, ప్రగతి నివేదికలు పురోగతి సాధించాలని డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు ఆదేశించారు. ఆయనతో పాటు ఎఫ్.డి.పి నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్ కలసి బలిజిపేట మండలం బర్లి, మిర్తివలస గ్రామాల్లో హెల్త్ వెల్నెస్ కేంద్రాలను గురువారం తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రగతి నివేదికలను రికార్డులు, ఆన్లైన్లో పరిశీలించారు. ముఖ్యంగా గర్భిణీల రిజిస్ట్రేషన్ నమోదు శాతం, మొత్తం అర్హులైన జంట (ఈసి) వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీసి ఆర్సిహెచ్ రికార్డుల్లో, అన్మోల్ లో నమోదు తీరును వారు తనిఖీ చేశారు. అర్హులైన ఎంతమందికి ప్రెగ్నెన్సీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు, వాటి ఫలితాలు, మొత్తం నమోదు చేయబడిన గర్భిణీల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న గర్భిణీలు, కాన్పు జరిగినవి, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స పూర్తి అయిన వివరాలపై ఆరా తీసి రికార్డుల్లో పరిశీలించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గర్భిణీల నమోదు పూర్తి స్థాయిలో జరిగి ప్రగతి నివేదికలు పురోగతి సాధించాలని, ఈసీ లను గుర్తించి సకాలంలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీల రిజిస్ట్రేషన్ మొదటి త్రైమాసికంలోనే త్వరగా జరగాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో ప్రిజం10 (పిఆర్ఐఎస్ఎం10) పక్కగా అమలు చేస్తూ శిశు ఆరోగ్య శ్రేయస్సుకై కృషి చేయాలన్నారు. రక్తహీనతగా ఉన్నవారిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వేసవి కాలం రీత్యా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని, అవసరమైన మందులు, నిర్ధారణ పరీక్షలు గ్రామాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాదికారి డాక్టర్ శివగాయత్రి, సూపర్ వైజర్స్ నారాయణరావు, సత్యవతి వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఈనెల 13లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-సీతానగరం : 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓపిఓ లుగా విధుల నిర్వహణ కొరకు నియమించబడ్డ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలదని,తహశీల్దార్ కార్యాలయంలో ఈనెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ఈశ్వరరావు తెలిపారు. ఫారం-12తో పాటు పోస్టింగ్ ఆర్డర్ నఖలు, ఎపిక్ కార్డు నఖలు, ఉద్యోగి ఐడి వివరాలు అందజేయాలని పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల నియమాలపై శిక్షణ

జిల్లా రిటర్నింగ్ అధికారి నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర- సీతంపేట : ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం పాలకొండ నియోజకవర్గంలోని 4 మండలాల పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఐటిడిఏలోని మీటింగ్ హాల్, వైటీసీ, సీతంపేట సామాజిక భవనాల్లో ఈ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు చేపట్టవలసిన అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ఈవీయం యంత్రాల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ రోజు నిర్దిష్ట సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ సందేహాలున్నా ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని అన్నారు. రీ పోలింగ్ చేసే అవకాశం రాకుండా అందరూ బాగా నేర్చుకోవాలని అన్నారు. ఈవీయంలు మొరాయిస్తే వెంటనే సంబంధిత సెక్టార్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి, నాలుగు మండలాల తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనీలు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శ్రీ మజ్జి గౌరీ ఆటో యూనియన్ మజ్జిగ చలివేంద్రం వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రజలు కో ప్రతి సంవత్సరం వేసవికాలంలో దాహాన్ని తీర్చడానికి ముందుకు వచ్చిన శ్రీ మజ్జి గౌరీ ఆటో యూనియన్ ప్రజలందరూ అభినందనలు పలుకుతున్నారు. మక్కువపోలీస్ స్టేషన్ ఎస్ఐ నరసింహమూర్తి చేతులమీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయడం జరిగింది మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి చాలా ఆనందంగా ఉందని భావించారు ఈ కార్యక్రమంలో కరణం చిన్నారావు ప్రెసిడెంట్ వంశి సెక్రెటరీ గౌరీ శంకర్ మేనేజ్మెంట్ ఆటో యూనియన్ డ్రైవర్ల అందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొమరాడ... గడ్డి మందు తాగి నాగవల్లి ఆవల ఉన్న మాదిలింగ పంచాయతీ చెందిన వ్యక్తి అధికారి వెంకటేష్ మృతి చెందినట్లు ఎస్సై కే నీలకంతం తెలిపిన వివరాలు ప్రకారం మద్యం తాగి ఇంటికి వచ్చాడు కుటుంబ సభ్యులు అడగ మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కురుపాం ప్రాథమిక ఆరోగ్యంద్రానికి తీసుకువెళ్లారు అక్కడ వైద్యులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ వెంకటేష్ మృతి చెందినట్లుగా వైద్యులు మృతుడుకు 32 సంవత్సరాలు వయసు ఈయనకు భార్య ఒక కుమార్తె ఉన్నట్లుగా ఎస్సై తెలిపారు

కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రంపచోడవరం : రామ కృష్ణ మిషన్ రాజమహంద్రవరం వారిచే రంపచోడవరం శివారు సిరిగిందల పాడులో గల రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అవరణలో ఆదివారం నిర్వహించే వైద్య శిబిరంతో పాటు పరమ హంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహారాజ్ తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులు, కళ్ళ జోళ్లు, ఇవ్వనున్నట్లు స్వామీజీ తెలియ చేసినారు, అలాగే కంటి ఆపరేషన్లు (కాటరాక్ట్) అవసరమైన వారికి పరమహంస యోగానంద నేత్రలయ వేమాగిరి, తరలించనున్నట్లు స్వామీజీ తెలిపారు. కంటి ఆపరేషన్లు నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెను, మరియు సామాన్య రోగములు కూడ చూడబడునని స్వామీజి తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగపరుచుకోవాలని స్వామీజీ తెలిపారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో మొదటి రేండమైజేషన్ పూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవియం)ల మొదటి రేండమైజేశన్ శుక్రవారంతో పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి నిషాంత్ కుమార్ చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో కలెక్టర్ కార్యాలయంలో రేండమైజేశన్ చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి రేండమైజేశన్ విధానాన్ని వివరించారు. రేండమైజేశన్ ద్వారా ఏ ఇవియం ఏ నియోజకవర్గానికి వెళుతుందో వివరించారు. వాటి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక,ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఇవియంల నోడల్ అధికారి ఎన్ రమేష్ రామన్, బీజేపిప్రతినిది పారిశర్ల అప్పారావు, టీడీపి ప్రతినిధి బార్నాల సీతారాం, బి ఎస్పీప్రతినిధి తామరఖండి వెంకట రమణ, సిపిఐ (ఎం) పార్టి ప్రతినిధి పి రాజశేఖర్, వైఎస్ఆర్సీపీ ప్రతినిధి వి శ్రీనివాసరావు, లోక్‌సత్తా పార్టీ ప్రతినిధి కొత్తకోట పాపారావు, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కదిలే స్థితిలో లేని వారికి పోస్టల్ బ్యాలెట్: కదిలే స్థితిలో లేని వృద్ధులు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ను అందించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సెక్టార్ అధికారుల సమావేశాన్ని నిర్వహించి ఎన్నికలవిధులుపట్ల దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కదలలేని స్థితిలో ఉన్న 85 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు, 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగి కదల లేని స్థితిలో ఉన్నవారికి 12 డి దరఖాస్తు ఫారం అందించడం జరుగుతుందని చెప్పారు. ఓటరు జాబితాలో ఉన్న వయస్సును మాత్రమే పరిగణలో తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ అంగీకరించిన వారికి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటువేసే అవకాశం ఉండదని ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని అనేకమంది అనుకుంటారని, వాటిని పరిగణలోకి తీసుకొని వారి శారీరక స్థితిగతులను అనుసరించి వారికి ప్రోత్సహించాలని సెక్టార్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పూర్తిస్థాయిలో కదలలేని స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించడం అవసరమని చెప్పారు. దివ్యాంగులు, వృద్ధులకు విధిగా 12 డి ఫారాలు అందించాలని, వాటికి రసీదులు కూడా పొందాలని స్పష్టం చేశారు సెక్టార్ అధికారులు స్వయంగా వారి వద్దకు వెళ్లాలని ఆయన ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ అందించు విధానంలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు విధిగా పాటించాలని, ఇతరుల సలహాలు ఏవి తీసుకోరాదని ఆయన ఆదేశించారు. ఇందులో ఎటువంటి తప్పిదాలు జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ లను వినియోగించుకునే వారికి పోస్టల్ బ్యాలెట్ పై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. దూర ప్రాంతాలకు చెందిన ఓటర్లకు రవాణా సౌకర్యాన్ని కల్పించే వెసులుబాటును రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ అప్పగించిందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సెక్టార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ పూర్తయిన తరువాత ప్రిసైడింగ్ అధికారి డైరీ రాయడం, ఫారం 17 సి నింపడం వంటి చర్యలను సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ పైన, ప్రిసైడింగ్ అధికారుల విధులు పైన పూర్తి అవగాహన ఉండాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసే స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు. సెక్టార్ అధికారులు ఎన్నికల కమిషన్ కు ఫస్ట్ రెస్పాండర్ గా ఉంటారని ఆయన తెలియజేస్తూ ఆ మేరకు అన్ని విధుల పట్ల అవగాహన ఉండాలని, తగు సమాచారం కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. 12, 13, 15 తేదీల్లో నియోజక వర్గం స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో సెక్టార్ అధికారులు పాల్గొనాలని ఆయన చెప్పారు. పాలకొండ నియోజక వర్గంలో 16వ తేదీన కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు మిత్రలు : ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఐదు నుంచి ఆరుగురు ఓటరు మిత్రలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరం మేరకు కూర్చునే సదుపాయం, టెంట్ లు ఏర్పాటు చేయడం, దివ్యాంగులకు ఎన్నికల నిబంధనలు మేరకు నేరుగా ఓటింగుకు తీసుకువెళ్లడం వంటి ఏర్పాట్లను ఓటరు మిత్రలు చేపడతారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక మాట్లాడుతూ ఈనెల 14నుండి సెక్టార్ అధికారులకు వాహనాలు కల్పిస్తున్నట్లు చెప్పారు సెక్టార్ అధికారులు సంబంధిత నిర్దేశిత ఫారాలను రిటర్నింగ్ అధికారికి ప్రతిరోజు సమర్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవనాయుడు, సెక్టారు అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలం నర్సిపురం గ్రామంలోని శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్యధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంనకు దీర్ఘకాలిక వ్యాధిలు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, 60. సంవత్సరాలు పైబడిన వారు రావడం జరిగింది. వచ్చిన వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారికి అవసరం అయిన వైద్య పరీక్షలు చేసి వారికి కావలిసిన మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ లుకు హిమోగ్లబిను, బి. పి. షుగర్, టెస్టులు చేసి రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్ ఇస్తు. హిమోగ్లోబిన్ పెరిగినంత వరకు వారిని పర్యవేక్షణ చేయ్యలి అని సిబ్బందికి సూచించారు. అవసరం అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ%కు తీసుకొని రావాలి అని సూచించారు. ఈ శిబిరంలో ఎముకుల వైద్యులు, చెవి ముక్కు వైద్యలు, కంటికి సంబందించిన వారు అందుబాటులో ఉన్నారు తనిఖీ చేసుకోవాలి అని వారు తెలిపారు. అదే విధంగా ఎండలు తీవ్రతగా ఉన్నందున. విలు అయిన%శీ%త వరకు ఇంటి నుండి బయటకు రాకూడదు అని వారు సూచించారు. కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, శేషగిరిరావు ఎస్.కోటేశ్వరరావు, సూపర్వైజర్, జయగౌడు , నాగమ్మ, అమరావతి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు నియోజకవర్గ అభ్యర్థిపై పునరాలోచన చేయండి

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగుదేశం పార్టీని నమ్ముకుని, మన్యంలో ఆ పార్టీ బలోపేతానికై అహర్నిశలు శ్రమించి గడచిన ఐదేళ్లలో అధికార వైకాపా వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన వారిని ఆ పార్టీ విస్మరించి పార్టీతో సంబంధం లేని వ్యక్తికి పాడేరు నియోజకవర్గ టిక్కెట్టు కేటాయించడం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ శ్రేణులతో శుక్రవారం ఏజెన్సీ అన్నవరం గ్రామంలో సమావేశం అయిన ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లుగా ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెదేపాలో ఉంటూ అధికార వైకాపా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న గిడ్డి ఈశ్వరి తో కలిసి ఆ ఇబ్బందులన్నింటినీ అధిగమించి పార్టీ బలోపేతానికై అహర్నిశలు శ్రమించామన్నారు. పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుని పార్టీకి విధేయురాలిగా పనిచేసిన గిడ్డి ఈశ్వరిని కాదని, పార్టీలో సభ్యత్వం ఉందో లేదో తెలియని వ్యక్తికి పార్టీ టిక్కెట్టు ప్రకటించడం మంచి విధానం కాదన్నారు. తప్పక విజయం సాధిస్తామన్న పాడేరు నియోజకవర్గ శాసనసభ స్థానాన్ని గిడ్డి ఈశ్వరి కి కాకుండా మరి ఎవరికి ఇచ్చిన ఓటమి తప్పదని ఆయన అభిప్రాయం ఎక్కడిది చూశారు. ఇటువంటి తరుణంలో పార్టీ అధిష్టానం పునరాలోచన చేసి గిడ్డి ఈశ్వరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, గంగరాజు, సుబ్బారావు, అధిక సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశపరీక్షకు హాల్ టిక్కెట్లు విడుదల

ప్రిన్సిపాల్ రామలక్ష్మి

విశాలాంధ్ర-కురుపాం:2024-25 విద్యాసంవత్సరం స్థానిక మోడల్ స్కూల్, ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఏప్రిల్ 21 న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మీ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లు https://cse.ap.gov.in లేదా https:// apms.apcf-ss.in/StudentLogin.do వెబ్ సైట్ల నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రవేశపరీక్ష ఐదో తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు/ ఇంగ్లీషు మాధ్యమాల్లో రాయవచ్చని తెలియజేసారు. మొత్తం 100సీట్లకు 285 మంది దరఖాస్తు చేసుకున్నారని ఏమైనా సందేహాలు ఉంటే ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్, కురుపాం, 9290452055ను సంప్రదించ వలసిందిగా కోరారు.

అనంతకు నిర్వాసితుల నిరసన సెగ...

- ఇది ముమ్మాటికి టీడీపీ కుట్ర
- ఐదు మండలాల్లో పాలకపక్షంతో ప్రజా వ్యతిరేకత

విశాలాంధ్ర-దేవీపట్నం : వైసిపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు పోలవరం నిర్వాసితుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. ఎన్నికల హడావుడికి ముందు ఎన్నికల హడావుడి ప్రారంభం తర్వాత వైసిపీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి అనుకున్న స్థాయిలో తీసికెళ్ళిందని చెప్పొచ్చు. ఇక టిడిపి అభ్యర్థి ప్రకటనతో వైసిపీ విజయం లాంచనమే అనుకున్న సమయంలో మొదలైంది అసలు కథ. అదే పోలవరం ప్రాజెక్టులో ప్రభుత్వం దేవీపట్నం మండలంలో సుమారు 44 గ్రామాలను నిండా ముంచి, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూమికి భూమి ఇతరత్రాలు అటు గిరిజనులకు, షెడ్యూల్ చట్టాల నెపంతో గిరిజనేతరులకు మైదాన ప్రాంతం లో పునరావాసం అంటూ నిలువునా గ్రామాలను ఖాళీ చేయించి వారికి ఇవ్వాల్సిన పరిహారాలు ఇవ్వకుండా సుమారు 900కుటుంబాలకు ఇంకా పునరావాసం కల్పించకుండా ప్రభుత్వం నిర్వాసితుల కుటుంబాలను గాలికొదిలేసిన పరిస్థితుల నేపథ్యంలో ముంపు గ్రామాల్లో ఇంత వరకు పట్టి పట్టనట్టు చూసి చూడనట్టు పాలకులు ఉండగా,ముంపుయేతర గ్రామాల్లో ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎమ్మెల్సీ అనంత బాబు ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ప్రతి సారి అట్ట హాసంగా సభలు సమావేశాలు నిర్వహించి ఎక్కడా ప్రభుత్వంకు పోలవరం తో ప్రజా వ్యతిరేకత లేదు అనేలా కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఎన్నికల హడావుడి ప్రారంభం కావటం. నిర్వాసితులకు ప్రభుత్వం చేసిన నిర్వాహకం అంతా టిడిపి తమ ప్రచారంలో ముంపు గ్రామాల్లో ప్రభుత్వం నిర్వాసితులకు చేసిన అన్యాయంను విస్తృతంగా ప్రచారం చేయటంతో అధికార వైసిపీ అభ్యర్థికి ప్రజా వ్యతిరేకత చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేవీపట్నం మండలం పరగసాని పాడు మూలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబుకు గిరిజనుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. ఎంత నచ్చజెప్పినా వినలేదు. వైసిపీ మండల పార్టీ నాయకులు కలగజేసుకున్న గిరిజనులు తగ్గలేదు. అనంతరం కడుపు కాలి ప్రజలు తిరగబడితే ఇది టిడిపి, బిజెపి కుట్రే అని అనడం హాస్యాస్పదంగా మారింది. ఇది ఒక్క దేవీపట్నం మండలంలోనే కాదు విలీన మండలాలలో కూడా ఈ పరిస్థితి అధికార వైసిపీకి రాబోయే రోజుల్లో ఎదురుకాక తప్పదని ఇది ప్రారంభం మాత్రమే అని గుసగుసలు విన్పిస్తున్నాయి. ఎన్నికలకు ముందే ప్రచారంలో ముందుకు దూసుకు పోయిన అధికార వైసిపీ కి పోలవరం శాపంగా మారుతుందనటంలో సందేహం లేదు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని టిడిపి యోచిస్తుంది. నిజానికి పోలవరం నిర్వాసితులను నిండా ముంచి గాలికొదిలేసిన ఘనత వైసిపీదేనని చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేక అంశాలను అందిపుచ్చుకోవాలని టిడిపి ఇతర పార్టీలు యోచిస్తున్నాయి.

వైకాపాను వీడి తెదేపాలో చేరికలు...

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : మండలంలో కందులపదం, ముచ్చర్లవలస, నడిమివలస గ్రామాలలో తెదేపా ప్రచార కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెదేపా,జనసేన,భాజపా ల కూటమి అభ్యర్థి గుమ్మిడి. సంధ్యారాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా పై గ్రామాలలో ప్రతీ ఇంటికి వెళ్లి తెదేపా మ్యానిఫెస్టో లో ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ,మహాశక్తి పథకాలను వివరించి కరపత్రాలను పంచిపెట్టారు.ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం, దీపం పథకం,మహిళలకు ఉచిత ప్రయాణ పథకాలను వివరించారు.రానున్న ఎన్నికలలో తెదేపా విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయితే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. యువగళం నిధి రూపంలో ప్రతీ నెల 3000 రూపాయలు, అన్నదాతకు ఏడాదికి 20 వేల రూపాయలు అందజేయడంతో పాటు బిసిలకు రక్షణ చట్టం,పేదలను సంపన్నులను చేస్తామని,ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేపట్టారు.వచ్చే ఎన్నికలలో మీరంతా తెదేపాకు మద్దతు పలికాలని కోరారు.ముచ్చర్లవలస గ్రామంలో దాదాపు 150 మంది వైకాపా ను వీడి తెదేపాలో చేరారు.గ్రామానికి చెందిన కంటపరపు కృష్ణ, బడ్నాన వెంకటరమణ, మంచాల రామసుందర్, కోదండ లక్షణ, నర్రాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు తెదేపాలో చేరారు.వీరందరకీ కూటమి అభ్యర్థి సంధ్యారాణి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిన్నింటి.ప్రసాద్ బాబు,మత్స శ్యాం, కరిబుగత భాస్కరరావు, దొర లక్ష్మణ, అప్పికొండ యుగంధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారాయపురం గ్రామంలో టిడిపి ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: రానున్న ఎన్నికల్లో టీడీపీఅధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు అంతా కష్టపడి పనిచేయాలని, సూపర్ సిక్స్ కార్యక్రమాలను అందరికీ తెలియజేయాలని పార్వతీపురం నియోజక వర్గం ఉమ్మడిపార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కృష్ణరాయపురం గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన అభ్యర్థి విజయ్ చంద్రక ఘనస్వాగతం పలికి మహిళలు హారతులు పట్టి, కుంకుమ బొట్టును పెట్టి స్వాగతం పలికారు. భాబుష్యూరిటీ -భవిషత్ గ్యారంటీ కార్యక్రమంగూర్చి, సూపర్ సిక్స్ కార్యక్రమాలు, ఉమ్మడి పార్టీల మ్యాని ఫెస్టు తెలుసుకొని తనకు ఎమ్మెల్యేగా ఓటు వేయాలని, అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు ఎంపీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టీడీపి నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల్, సాల హరిగోపాల్, దామినేని భానుప్రసాద్, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, సింహాచలం నాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, గొట్టాపు అప్పారావు, తేరేజమ్మ,,వాకాడ పారినాయుడు, తెంటు వెంకటప్పల నాయుడు, తెంటురామారావు, అరవింద్, బొన్నాడ సత్యనారాయణ, బొంగు భాస్కరరావు, సాయి, సూర్యనారాయణ, తదితర టీడీపి నాయకులతోపాటు జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి కన్నా అణిచివేతే అధికమైంది

- గత పదేళ్ల పాలనపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మక వాఖ్యలు
- కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ లభిస్తుంది
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముప్పల పుష్పారావు

విశాలాంధ్ర-సాలూరు రూరల్ : గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కన్నా అణిచివేత అధికమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నిమ్మక. సింహాచలం అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సాలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముప్పల పుష్పారావుతో కలసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో విశేష ఆదరణ లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని చెప్పారు. సాలూరు నియోజకవర్గంలో సమస్యలపై తమకు పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. వాటన్నిటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరుపున కృషి చేస్తానన్నారు. గత పదేళ్లలో రాష్ట్రం అధోగతి పాలైందని తెలిపారు. అభివృద్ధి కుంటుపడిందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తుంటే పోరాటం చేయకుండా ప్రభుత్వ అడుగులకు మడుగులు ఒత్తే నాయకులు సాలూరు నియోజకవర్గంలో పాలకులుగా ఉన్నారన్నారు. పాలక పార్టీ, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు ఏనాడు గిరిజనుల శ్రేయస్సు కోసం కృషి చేయలేదన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాటం చేసే పుష్పారావును గిరిజనులంతా గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేస్తున్నామన్నారు. సాలూరు నియోజకవర్గంలో గిరిశిఖర గ్రామాలకు డోలీమోత తప్పడం లేదన్నారు. షెడ్యూల్డ్ ఏరియా సర్టిఫికేట్‌లు మంజూరు చేయకపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయన్నారు. దీనితో నిరుద్యోగ యువత ఉపాధిలేక వలసపోతున్నారని తెలిపారు. షెడ్యూల్డ్ సర్టిఫికేట్ కోసం తుండ పంచాయతీ జగ్గుదొరవలస కేంద్రంగా పోరాటం చేసినప్పుడు, ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా నిరుద్యోగ యువతకోసం రాత్రంతా నిరసన దీక్ష చేపట్టినప్పుడు ఎమ్మెల్యే రాజన్నదొర, మాజీ ఎమ్మెల్సీ సంధ్యారాణిలు కనీసం స్పందించలేదన్నారు. ఇటువంటి నాయకులు వలన గిరిజనులకు ప్రయోజనం లేదన్నారు. 2014-19 వరకు అధికారంలో ఉన్న తెదేపా ప్రత్యేక హెూదా ఊసెత్తలేదని విమర్శించారు. చంద్రబాబు, జగన్ మాటలను ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని చెప్పారు. అభ్యర్థి మార్పు ఊహాగానమే సాలూరు నియోజకవర్గ అభ్యర్థిగా పుష్పారావును ఏప్రిల్ 2వ తేదీన అదిష్ఠానం ఖరారు చేసిందన్నారు. ఇప్పుడు అభ్యర్థిని మార్చే అవకాశం ఉన్నట్లు కొన్ని పత్రికలలో వార్తలు రావడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లేందుకు కొంత ప్రయత్నిస్తున్నారని అందులో భాగమే ఇటువంటి వార్తలు రావడమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లను కలుపుకొని వెళతామని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోను ప్రతీ గడపకి చేరవేస్తామని తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ కు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు నందేల నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో ఆరోగ్యసురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. రోగులకు తనిఖీలు నిర్వహించి మందులను అందజేసారు. నేత్ర వైద్య పరీక్షలను కూడా నిర్వహించారు. సీతానగరం వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గంలోకి గంటా జగన్నాధం పేరు ప్రతిపాదన

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గుంటూరు వారు గత నెల 14వ తేదీన నూతన కార్యవర్గం ఎన్నుకొనే సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా పెన్షనర్ల సంఘం నుండి ఒకరి పేరును ప్ర తి పా ది ం చ వ ు ని తెలియజేయగా పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ అధ్యక్ష స్థానంలో యున్న గంటా జగన్నాథం పేరును ప్రతిపాదించడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా పెన్షనర్ల సంఘ కార్యదర్శి దొడ్లంకి గణపతిరావు తెలిపారు. అందులో భాగంగా జగన్నాధంకి రాష్ట్రకార్యవర్గంలో సెక్రటరీ స్థానం కల్పించినందుకు గంటా జగన్నాధంకు, రాష్ట్ర కార్యవర్గానికి పార్వతీపురం మన్యం జిల్లా పెన్షనర్ల సంఘ కార్యవర్గం మరియు సభ్యులు యావన్మంది అభినందనలు తెలియజేస్తున్నట్లు గణపతిరావు తెలిపారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్‌చంద్ర పర్యటన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మున్సిపాలిటీ 20వ వార్డులో బిజెపి నాయకులు ద్వారపూడి శ్రీను, జనసేన నాయకులు ప్రసాద్, కోరాడ మౌళి, తెలుగుదేశం నాయకులు పెంకి వాసు ఆధ్వర్యంలో జనసేన - తెలుగుదేశం - బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న 'బోనేల విజయ్‌చంద్ర' శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి, ప్రతి గడపకి, ప్రతి మహిళకు అవగాహన తీసుకొస్తు 20వ వార్డులో స్థానిక ప్రజలను ఉత్తేజ పరచి మన కూటమి గెలుపు ఈ పార్వతీపురం ప్రజలకు ఎంతైనా అవసరం ఉందనే అవగాహన కలిపిస్తూ వారి యొక్క ఓటు ఈసారి సైకిల్ గుర్తుపై వెయ్యాలని కోరారు. అలాగే సైకిల్ గుర్తుకి ఓటు వేసే బాధ్యత మీది ఈ వార్డు అభివృద్ధి బాధ్యత మాది అని ప్రతి ఒక్కరికి మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందక అనీల్, రెడ్డి కరుణ, నెయ్యిగాపుల సురేష్, బంటు శిరీష్, సిరిపరపు గౌరీ, రాజాన రాంబాబు, మానేపల్లి ప్రవీణ్, కడగల శ్యాంసుందర్, భమిడిపాటి చైతన్య, గుణాన నరేష్, మేరువ శివ, గోనెల గోవిందమ్మ, రాజకుమార్, పైల శ్రీను, రౌతు బాలు, నవీన్, టి. సుధాకర్, హెచ్. రాజు, జె. ప్రవీణ్, జె. తరుణ్, హెచ్.లక్ష్మణ్, ఎ.షణ్ముఖ, పి.జగదీష్, కె సునీల్, కె. రాము, కె. శంకర్, కె. సాయి, వి. నాగరాజు, ఎం.సాయి, బి.సిద్ధూ, బి.తరుణ్, పి.సాగర్, ఎం. తేజ, బి.రమేష్, పి.పండు, మురళి, జి. అశోక్, సిహెచ్ చంటి, గణ, పి. ధర్మ, మైఖేల్, బి.నవీన్, బి.పండు, పి.వెంకటేష్, బి.తరుణ్, టి. చంద్ర, ఏ.కిరణ్, ఆర్. సోంబాబు, బి.సతీష్, బి వర్మ, బి. సురేంద్ర, మురళి, ఎం. రాజు, నాని, ఆర్. గణేష్, ఆర్ ప్రశాంత్, బి.ప్రసాద్, బి. గిరి, వినయ్, లక్ష్మణ్, ఎస్. గౌరీ, డి.అశోక్, ఎస్. సంపత్, సిహెచ్. విజయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

డొంకాడ శివప్రసాద్

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తాను అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు అవకాశం కల్పిస్తే మన్య ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ చెరపల్లి గ్రామానికి చెందిన డొంకాడ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి సుమారు 76 ఏళ్ళు గడుస్తున్నా గిరిజనాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. మన్యంలో ఇప్పటికీ సరైన విద్య, వైద్యం, రహదారులు, తాగు, సాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు లేని గిరి గ్రామాలు ఉన్నాయన్నారు. గిరిజనాభివృద్ధి సంస్థకు అందుతున్న నిధులను తాగు, సాగునీరు, రహదారుల కల్పనకు ఉపయోగించి ఉంటే ఇప్పటివరకు కొంతైనా ఉపశమనం లభించేదన్నారు. మరోవైపు గిరిజనాభివృద్ధికై ఏర్పడిన చట్టాలు ఒక్కొక్కటిగా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రేపటి తరం భవితవ్యం ఆగమ్య గోచరంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన అభివృద్దే ధ్యేయంగా ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తాను పాడేరు అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవనున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే గిరిజన చట్టాలు, హక్కుల రక్షణ కోసం చట్టసభలలో తన గలాన్ని వినిపిస్తానని, తద్వారా మన్యప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

అభివృద్ధిని చూసి ఓటువేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

వైఎస్సార్సీపీ అభ్యర్థి జోగారావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-సీతానగరం : రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి గతఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వైఎస్సార్సీపీకు ఓటువేసి వైఎస్ జగన్మోహన్రెడ్డిని రెండోసారి సీఎంగా, తనకు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సిటింగ్ ఎమ్మెల్యే,పార్వతీపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అలజంగి జోగారావు తెలిపారు. శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని సుమిత్రపురం, లక్ష్మీపురంగ్రామంలో నిర్వహించారు. అయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి కుంకుమబొట్టు పెట్టీ ఆశీస్సులు అందజేసారు. నియోజకవర్గంలో గతఐదేళ్లుగా యెనలేని అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అందరికీ 24గంటలపాటు అందుబాటులో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు రెండోసారి అవకాశాన్ని ఇవ్వాలని ఆయన ఇంటింటికి వెళ్ళి అవ్వాతాతలని, అక్కాచెల్లెళ్ళను, యువతీ యువకులను, వయోజనులను, వికలాంగులని, వృద్ధులను కలిసి ఓటును వేయాలని కోరుతున్నారు. ఈతెల్లవారు జాము నుండి రాత్రివరకు నేరుగా ఆయనే ఇంటింటికి వెళ్లి ప్రజలను, ఓటర్లను కలసి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, ఎంపిపి బలగ రవనమ్మశ్రీరాములునాయుడు, జెడ్పీటిసి మామిడి బాబ్జి, బొత్స నందిని ఉమామహేశ్వరరావు, సత్యవతి వెంకటరమణ, పిఎస్ఎన్, సవరపు రామారావు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, అన్నంనాయుడు, బురిడి సూర్యనారాయణ, కిరణ్ కుమార్, మాధవ తేలు సత్యం మాస్టారు, దాసరి సింహాచలం, బొన్నాడ తిరుపతిరావు, అప్పలనాయుడు, కురమాన శ్రీనివాసరావు, బొన్నాడ తిరుపతిరావు, రమేష్, ముకుంద, మురళి, గొంగాడ లక్ష్మణ, గోపాల్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజీ : 3
- అల్లూరి సీతారామరాజు
- పార్వతీపురం మన్యం
శనివారం 13, ఏప్రిల్ 2024

కలెక్టర్ నిశాంత్ కుమార్ ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర-పాలకొండ : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాలకొండ మండలం వెలగవా డ గ్రామం వద్ద ఏర్పాటుచేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ దగ్గర ముమ్మర తనిఖీలు శుక్రవారం నిర్వహించారు ద్విచక్ర వాహనాలతో పాటు నాలుగు చక్రాల వాహనాలు తదితర వాహనాలన్నీ క్షుణ్ణంగా డిఎస్పి జివి కృష్ణారావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని వాహనాల్లో బంగారం డబ్బు తరలించేటప్పుడు వాటికి సంబంధించినటువంటి సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు సరైన ఆధారలు లేకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన కుసుమాలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురంలో గల ఆర్.కె జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఐపిఈ మార్చి 2024 పరీక్షా ఫలితాలలో గణనీయమైన స్టేట్ ర్యాంకులను, పార్వతీపురం పట్టణంలో మొదటి మరియు రెండవ స్థానం సాధించారని సగర్వంగా తెలియజేయుటకు సంతోషిస్తున్నామని ఆర్.కె జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ రామకృష్ణ తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 31మంది మా విద్యార్థులు 400 మార్కులు పైబడి సాధించినట్లు ఆయన తెలిపారు. వారిలో బళ్ళా దీపిక 2403113375/464, సిరిపల్లి హరిత 2403113820/463, తొర్రి క్రిష్ణ సృజన 2403113564/459, దేవాశిష్ సాహు 2403116424/456, పిరిడి శ్రావణ్ కుమార్ 2403113546/456, సాధు మౌనిక 2403116454/449, చందనపల్లి జస్వంత్ 2403113149/446, రాగోలు పవన్ కుమార్ 2403113803/442, పప్పల కార్తీక్ 2403116353/441 మార్కులు సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు బళ్ళా దీపిక 464/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, సిరిపల్లి హరిత463/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ర్యాంకు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల కరెస్పాండెంట్ రామకృష్ణ, అధ్యాపకులు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.

వి.ఆర్.పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024 ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో మొదటి సంవత్సరం హెచ్ ఈసి, సీఈసీ, బైపిసి లో 3.84% ఉత్తీర్ణతతో రెండవ సంవత్సరం హెచ్ ఈసీ, సీఈసీ, బైపిసి 22.85 శాతం ఫలితాలు రావడం జరిగిందనీ కళాశాల ప్రిన్సిపాల్ పి రాజు ఓ ప్రకటనలో తెలిపారు ఈ పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానంలో బైపీసీ బీసీ కాలనీకు

చెందిన విద్యార్థి పి మేఘన749, ద్వితీయ స్థానంలో బైపీసీలో రాజుపేట కాలనీకి చెందిన విద్యార్థిని ఎన్, సౌమ్యశ్రీ 748,తృతీయ స్థానంలోబీసీ కాలనీకి చెందిన పి నాగలక్ష్మి 741 మార్కులతో ఉత్తీర్ణ సాధించడం జరిగిందన్నారు. కేజీబీ విద్యార్థులు ప్రతిభ గత నెలలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో కస్తూరిబాయ్ విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఫలితాలు లో కొమరాడ కస్తూరిబాయ్ విద్యార్థులు ప్రతి సాధించారు ఇంటర్ మొదటి సంవత్సరం 40 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్ష రాశారు అందులో 36 మంది విద్యార్థులు ప్రతిభ సాధించారు మొదటి సంవత్సరం 500 మార్కులకు గాను పి వర్షిని 485 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది అలాగే రెండవ సంవత్సరం 28 మంది విద్యార్థులు పరీక్ష రాశారు 28 మంది సాధించారు అందులో ఒక విద్యార్థి శ్రీ లక్ష్మి 1000 మార్కులు గాను 960 మార్కులు సాధించి మొదటి ర్యాంకు సాధించింది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి జె నారాయణస్వామి కేజీబీ ప్రత్యేక అధికారి అరుణ కుమారి తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఫస్ట్ ఫోటో పి వర్షిని రెండో ఫోటో శ్రీలక్ష్మి విద్యార్థులు ఫోటోలు పెట్టగలరు.

సీతానగరం : మండలంలోని జోగంపేట కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలోశతశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య తెలిపారు. కళాశాలలోఒక్క బైపిసి గ్రూపు మాత్రమేఉండగా, ఈగ్రూపులో 35మంది బాలికలు పరీక్షలు రాయగా 35మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో 86శాతం ఫలితాలు సాధించినట్లు ఆమెచెప్పారు. ఫలితాలు సాధించడంపట్ల ఆమె ఆనందంను వ్యక్తంచేశారు.ఫలితాలు సాధించడంలో కృషిచేసిన అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

బెలగాం : శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పత్రికా విలేకరి కుమారుడు ప్రతిభ కనబరిచాడు. పార్వతీపురం పట్టణంలో ప్రముఖ తెలుగు దినపత్రిక విశాలాంధ్రలో పత్రికా విలేకరిగా విధులు నిర్వహిస్తున్న వానపల్లి శంకరరావు ఏకైక కుమారుడు వానపల్లి గోకుల వెంకటసాయి సంపత్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 973/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. సంపత్ 10వ తరగతి వరకు పార్వతీపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ విశాఖపట్నంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల (శ్రీ విశ్వ) లో ఎంపిసి గ్రూపులో చదువుకొని ఇంటర్ మొదటి సంవత్సరం లో 470 మార్కులుకు 458 మార్కులు సాధించి ద్వితీయ సంవత్సరంలో 530 మార్కులకు గాను 515 మార్కులు సాధించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. ఉత్తమ మార్కులు సాధించిన సాయి సంపత్ ను పట్టణానికి చెందిన పలువురు మీడియా ప్రతినిధులు, కుటుంబసభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా సాయి సంపత్ మాట్లాడుతూ ఇటీవల జెఈ మెయిన్స్ పరీక్ష వ్రాసానని అందులో కూడా మంచి ర్యాంక్ వచ్చే అవకాశం ఉందని భవిష్యత్తులో ఇంజనీరింగ్ చదువుకొని ఇంజనీర్ గా స్థిరపడతానని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

అడ్డతీగల : ఇంటర్ ఫలితాల్లో అడ్డతీగల అనూప్ కాలేజీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎస్.ప్రవర్ధిని ఎం.పి.హెచ్.డబ్ల్యులో 453 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. కే.వందుదొర 431 మార్కులతో జీ.కునై 428 మార్పులతో విజయం సాధించారు అలాగే 400 మార్కులు వచ్చిన విద్యార్థులు 12 మంది 300 మార్కులు వచ్చిన విద్యార్థులు 46 మందిగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం కే. సంతోష్ 904 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. బి.ప్రియాంక 884 మార్కులతో విజయం సాధించారు. పి. జీవనజ్యోతి 883 మార్కులతో విజయం సాధించారు. 800 మార్కులు పైగా వచ్చిన విద్యార్థులు 11 మంది. 700 మార్కులు పైగా వచ్చిన విద్యార్థులు 23 మంది. 600 మార్పులు వచ్చిన విద్యార్థులు ముగ్గురుగా నిలిచారు ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అనూప్ కాలేజీ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ చీకట్ల ఆశీర్వాదం అభినందనలు తెలియజేశారు.

కొమరాడ : జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొమరాడ ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి 96% వోకేషనల్ విభాగానికి 100% ,అలాగనే రెండవ సంవత్సర ఫలితాలలో జనరల్ విభాగానికి 96% ,ఒకేషనల్ విభాగంలో 100 శాతము ఉత్తీర్ణత సాధించాము. కళాశాల టాపర్లుగా ద్వితీయ సంవత్సరానికి సంబంధించి వై చరణ్ తేజ 931 (వోకేషనల్), దత్తి అరుంధతి 929 (బైపిసి), పట్నాన రోజా 921 (బైపిసి), మూడడ్ల పవన్ కుమార్ మరియు ఎం .రేణుక 919 (ఎంపీసీ) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వై.నాగేశ్వరరావు తెలిపారు. అలాగనే ప్రథమ సంవత్సరానికి సంబంధించి బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఎస్ .సంజన 411, బి. అలేఖ్య 399, పీ.స్పందన 396 మార్కులు, ఎంపీసీ విభాగంలో 4 70 మార్కులకు గాను పి. జయకృష్ణ 417 మార్కులు సాధించినట్లు అలాగే ప్రథమ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 140 మంది హాజరు కాగా 134 మంది వోకేషనల్ విభాగంలో 19 మంది హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 139 మంది హాజరు కాగా 133 మంది ఒకేషనల్ విభాగంలో 20 మంది హాజరుకాగా 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వై నాగేశ్వరరావు కళాశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కురుపాం : ఇంటర్మీడియట్ ఫలితాలు లో స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయం విద్యార్థులు తమ సత్తా చాటి శతశాతం ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ మొదటి ఎంపీసీ విద్యార్థులు 97.36శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.వారిలో అక్కినేని లక్ష్మి ప్రసన్న 962/1000మార్కులు సాధించింది.ఎపి మోడల్ స్కూల్ లో మొదటి సంవత్సరం 53మంది పరీక్షలు(ఎంపిసి,బైపిసి,బిసి) వ్రాయగా 51మంది ఉత్తీర్ణత తో 96శాతం పొందారు.ద్వితీయ సంవత్సరం 63మంది కి 62మంది ఉత్తీర్ణులై 97శాతం పొందారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జనరల్ గ్రూప్ లు (ఎంపిసి,బైటికి,సి ఈ సి, హెచ్ ఈ సి)140మంది పరీక్షలు కు హాజరు కాగా 106మంది ఉత్తీర్ణత పొంది75.7శాతం సాధించారు.ఒకేషనల్ 216మందికి 173మంది ఉత్తీర్ణులై 80శాతం పొందారు.ద్వితీయ సంవత్సరం జనరల్ గ్రూప్ లోనుండి 107మంది హాజరుకాగా 99మంది ఉత్తీర్ణులై 92.5శాతం సాధించారు. ఒకేషనల్ నుంచి 154 మంది హాజరు కాగా 142మంది ఉత్తీర్ణులై 92.2శాతం సాధించారు. వీరందరినీ ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

బెలగాం : మార్చి 2024లో జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలలో పార్వతీపురం భాస్కర్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఎంపిసి, బైపిసి గ్రూపులలో కాలేజ్ ఫస్ట్ గా నిలిచారని కళాశాల చైర్మన్ చుక్క భాస్కర రావు తెలిపారు. తమ కళాశాలలో సెకెండ్ ఇయర్ ఎంపిసి గ్రూపులో

గొట్టాపు సురేష్ 970/1000, బైపిసి గ్రూపులో కోరాడ మౌనిక 927/1000 మార్కులు సాధించారని, ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో మడక అశోక్ 431/470, బైపిసి గ్రూపులో మజ్జి లక్ష్మి 395 /440 మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల చైర్మన్ చుక్క భాస్కరరావు, డైరెక్టర్ బొంతు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

బెలగాం : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల డైరెక్టర్ పి. అప్పారావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఎంపిసిలో కొంపల్లి సుహర్షిని 981 మార్కులు, బైపిసిలో జి. నీలిమా 977 మార్కులు సాధించగా మరో 32 మంది 900కు పైగా మార్కులు సాధించారన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపిసి విద్యార్థిని సిహెచ్ జోత్స్న 452, ఎన్. భరతచంద్ర, 452, ఎల్. హారిక 417 మార్కులు సాధించారని, మరో 28 మంది 400పైగా మార్కులు సాధించారన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ లోనే కాక ఐఐటి, ఎన్ఐటి లలో కూడా అద్భుతమైన ప్రతిభ కనబరచినట్లు కళాశాల డైరెక్టర్ అప్పారావు తెలిపారు.

కురుపాం: ఇంటర్మీడియట్ ఫలితాలు లో కురుపాం కి చెందిన కాదా లాత్విక 434/440(మొదటి బైపిసి) సాధించింది.ఈమె ప్రస్తుతం ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతుంది...గత ఏడాది సిసిఎస్ ఈ పది ఫలితాల్లో నూ ఉత్తమ ప్రతిభ కనబరిచింది.తల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా , తండ్రి పాత్రికేయుడు గా విధులు నిర్వహిస్తున్నారు... అత్యధిక మార్కులు సాధించిన లాత్వికను అంతా అభినందించారు.

ప్రొసీడింగ్ అధికారులకు ఈవిఎమ్, వివి ప్యాడ్‌లపై శిక్షణ

విశాలాంధ్ర - రంపచోడవరం... త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు ప్రొసీడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు ఈవీఎంలపై వివి ప్యాడ్ లపై పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని రంపచోడవరం సబ్ కలెక్టర్. 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక లెనోరా ఇంజనీరింగ్ కళాశాలలో 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల పిఓ లను. ఏపీఓలను ఈవీఎంలపై. వివి ప్యాడ్పై అవగాహన శిక్షణ కార్యక్రమం రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 399 పోలింగ్ కేంద్రాలు. 59 మంది సెక్టర్ అధికారులను అదేవిధంగా 73 మంది రూట్ అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, వై. రామవరం మండలాలకు సంబంధించిన 307 మంది పిఓలకు. ఏపీఓలకు ముందుగా ఈవీఎంలపై,వివి ప్యాడ్ లపై అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు రోజు ఈవీఎంలు,వివి ప్యాడ్లు రిసెప్షన్ సెంటర్లో తీసుకున్నప్పటినుండి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఎన్నికలు సజావుగా నిర్వహించి తిరిగి వచ్చి ఈవీఎంలు,వివి ప్యాడ్లు తిరిగి అప్పగించే వరకు చాలా జాగ్రత్తగా ఉండాలని ఎన్నికల సిబ్బందిని ఆయన తెలియజేయడం జరిగింది, ఎన్నికలు జరుగు రోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని అందుకు ఎన్నికల సిబ్బంది పక్కాగా శిక్షణ పొందాలని ఆయన అన్నారు. పోలింగ్ రోజున ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు లైన్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో సుమారు 600 నుండి వెయ్యి మంది లోపు ఓటర్లు ఉంటారని అదేవిధంగా ఓటర్లతో ఇటువంటి తగాదాలకు తావు లేకుండా చాలా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. పోలింగ్ కు ముందు రోజు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళినప్పుడు ఆ రోజే వివిధ రకాలైన ఫారాలు పూర్తిగా అవగాహన చేసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. రెండు గంటలకు ఒక్కసారి ఎన్నికల పోలింగ్ శాతాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం హ్యాండ్ బుక్ తప్పనిసరిగా ఫాలో అవ్వాలని ఆయన అన్నారు. ఈవీఎంలు,వివి ప్యాడ్లు పూర్తిస్థాయిలో అవగాహనకు

సంబంధించిన శిక్షణ నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్స్ తో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఒకటికి రెండుసార్లు వివరంగా తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం ఏడు రూములలో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని రూములలో పిఓలకు, ఏపీఓలకు ఈవీఎం లపై, వివి ప్యాడ్ పై తదితర విషయాలు పిఓలకు,ఎపీఓ లకు తగు సూచనలు రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది. పిఓలకు, ఎపీఓ లకు ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. శిక్షణకు వచ్చిన ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయం,త్రాగునీటి సదుపాయం రెండుసార్లు టీ స్నాక్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఎ.కృష్ణ జ్యోతి, ఎ వీ రమణ, డి వి. సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్లు యన్ వి వి. సత్యనారాయణ, బి. రాజు, చైతన్య, బాలాజీ, శివ, శ్రీధర్, విశ్వనాథం, స్వామి, జి. సత్యనారాయణ, వీరభద్రరావు, సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ యన్. విగ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు ఇందిరా బాయ్, లక్ష్మణ్ , వీఆర్వోలు పిఓలు,ఎపివోలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 23 మంది వలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట పంచాయితీలో వివిధ పంచాయతీలకు చెందిన 23 మంది వాలంటీర్లు శుక్రవారం ఎంపీడీవో లక్ష్మి కాంత్ కు అంద చేశారు. జన్మభూమి కమిటీలు మాదిరిగా ప్రజలను దోచుకోలేదని వికలాంగులకు, ముసలి వారికి, భర్త లేని వారికి సర్వీసు అందించామని వారన్నారు.మేమంతా జగనన్న సైనికులమని పాచిపెంట మండలం కేసలి పంచాయతీ వలంటీర్లు వెల్లడించారు. కేసలి సర్పంచ్ సత్తారపు నిర్మల, వైసీపీ జిల్లా కార్యదర్శి చిన్నబాబు, కేసలి వైసీపీ మండలం నాయుకులు మీసాల మోహన్ ఆధ్వర్యంలో వారంతా స్వచ్ఛందంగా రాజీనామాలు చేసారు. ప్రతినెల 1వ తేదీ తెల్లవారుజాము ఆరు గంటలకి లబ్ధిదారులు ఇంటికెళ్లి పెన్షన్ అందించే వాళ్ళమని జనసేన, తెలుగుదేశం నాయకుల కుట్ర చేసి మా సేవల పై ఆరోపణలు చేస్తూ అడ్డుకున్నారని ఆరోపించారు.మేమంతా జగనన్న సైనికులు మని జగనన్న గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారంతా పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని, జగనన్న వెంట జనమంతా ఉన్నారని తప్పకుండా ఓటు వేసి గెలిపిస్తారని, తెలుగుదేశం పార్టీని చిత్తుగా ఓడిస్తారని ఈ ఈ సందర్భంగా వారు అన్నారు.

సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు శిక్షణ కీలకం

రిటర్నింగ్ అధికారి వివి రమణ

విశాలాంధ్ర-కురుపాం : 2024సాదారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికలు కమీషన్ ఇచ్చే శిక్షణ అత్యంత కీలకమైనదని కురుపాం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వివి రమణ అన్నారు.శుక్రవారం స్థానిక ఎపి మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న మొదటి విడత శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ఏర్పాటు చేసిన ఫార్మాట్ల నింపడం , నిర్వహించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు తెలుసుకుని అమలు చేయాలని, అలాగే ఈవిఎం పని తీరు పై పూర్తి అవగాహన తప్పనిసరి అని అన్నారు.నిబంధనలు ప్రకారం ఇచ్చిన ప్రతి ఒక్క ఫార్మాట్ వివరాలు తో పూర్తిచేసి ఈవిఎం లతో జాతి చేయాలని సూచించారు.శుక్రవారం జరిగిన శిక్షణ తరగతులు కు రెండు వందల మంది హాజరు కాగా నాలుగు బ్యాచ్ లు గా విభజించి శిక్షణ తరగతులు నిర్వహించారు.అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ సత్యనారాయణ,రిసోర్స్

పోలవరం నిర్వాసితులకు న్యాయం బిజేపితోనే సాధ్యం

విశాలాంధ్ర-చింతూరు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరగాలంటే బీజేపి, జనసేన, తెలుగుదేశం కూటమి తోనే సాధ్యమని అరకు పార్లమెంట్ కు పోటీచేస్తున్న బీజేపి అభ్యర్థి కొత్తపల్లి గీత పేర్కొన్నారు. ప్రచారం లో భాగంగా శుక్రవారం చింతూరు లో రోడ్ షో నిర్వహించారు. తొలుత ఎర్రంపేట లో గిరిజన నృత్య%శీ% కొమ్ము డ్యాన్స్ లతో ఘనంగా స్వాగతం పలికారు. ఏర్రంపేట నుండి చింతూరు వరకు రోడ్ షో నిర్వహించారు.చింతూరు ప్రధాన కూడలి వద్ద గల గిరిజన అమర వీరులు ఘంట%శీ%దొర, మల్లుదొర, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీత మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం జరగాలంటే తెలుగుదేశం బిజెపి, జనసేన ,ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలవరం నిర్వాసితులను గోదారిలో ముంచి వేసిందని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో 1 లక్ష15 వేల రూపాయలు ప్రతి ఎకరానికి పరిహారం ఇచ్చారని, జగన్ ఎకరానికి ఐదు లక్షలు పరిహారం ఇస్తామని, లక్ష 15 పోను 3లక్షల 85 వేలు ఇస్తామని, నిర్వాసితులైన రైతులకు పరిహారం ఇస్తామని పరిహాసం చేశారన్నారు. నిరుద్యోగులకు 10 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ ఏమైంది అని ప్రశ్నించారు. డీఎస్సీ నిరుద్యోగులకు దగా డిఎస్సి అయిందని విమర్శించారు. ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్మాణ రంగానికి తీవ్ర అన్యాయం చేశాడని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరుతో ఒక్క అడుగు ముందుకు వేయలేదు అని విమర్శించారు. మూడు రాజధానుల పేరు చెప్పి మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనుడు జగన్ అని కొత్తపల్లి గీత విమర్శించారు. రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిరియాల శిరీష మాట్లాడుతూ కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, మద్యపానం నిషేధం చేస్తాం అన్న జగన్ ప్రభుత్వం అధికారులతో విక్రయిస్తుందని, మెగాడి. యస్ సి పేరుతో నిరుద్యోగుల తో దగా డిఎస్ సి అని వర్ణించారు. తెలుగుదేశం, బిజెపి ,జనసేన అభ్యర్థులను గెలిపించాలని అప్పుడే రాష్ట్రం సస్యశ్యామలం

అవుతుందని, నిత్యం ప్రజల మధ్యన ఉండే ప్రజా సమస్యలపై పోరాడతామని, ప్రజల పక్షాన ఉంటామని ఈ ప్రాంత ప్రజలు ఓటు వేసి గెలిపించి పార్లమెంటు అసెంబ్లీలకు తమను పంపాలని ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష కోరారు. ఒక అంగన్వాడి కార్యకర్తగా ఉన్న తనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చి సామాన్యులకు సైతం చోటు కల్పించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు పాయం వెంకయ్య, చింతూరు మండల బిజెపి అధ్యక్షులు డి వి ఎస్ ఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు చిన్నారెడ్డి, యూత్ అధ్యక్షులు సురేష్, శ్రీరామ్, జనసేన మండల అధ్యక్షులు మడివి రాజు తో పాటు వి ఆర్ పురం కూనవరం ఎటపాక ,మండలాల బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామ సచివాలయం పరిధి లోని వాలంటీర్లు రాజీనామా చేస్తూ శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈమేరకు ఉల్లిభద్ర సచివాలయం పరిధిలోని ఉల్లిభద్ర, కొంకడివరం, సీతారాం పురం గ్రామాలకు చెందిన 17 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీ వోకు అందజేశారు. ఉల్లిభద్ర సచి వాలయం పరిధిలోని వాలంటీర్లు ముడిలి శంకర్రావు, మంతిని భారతి, అల్లాడ దుర్గాప్రసాద్, గోరు సూర్యా రావు, రౌతు ఝాన్సీ, మజ్జి మేఘన, రౌతు నిర్మల, నాగళ్ళ దాలమ్మ, తామరపల్లి అప్పలరా%శీ%, సంచాన ప్రశాంత్ కుమార్, గుజ్జల నాగమణి, రవ్వ రాంప్రసాద్, సుర్ల ప్రవీణ, మర్రి సింహాచలం, అల్లు నాగార్జున, తెలికి తవిటి దొర, వెన్నెల భాగ్యలక్ష్మిలు వాలంటీర్లకు రాజీనామా చేస్తూ తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ముడిలి శంకర్రావు తదితరులు మాట్లాడుతూ మాకు నెలసరి ఇచ్చే వేతనం తక్కువై నప్పటికీ సేవ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రతిపని విషయంలోనూ సేవ చేయడం జరిగిందన్నారు. కాని మా వాలంటీర్స్ వ్యవస్థపైన పలు రాజకీయ పార్టీలు రాజకీయ పరమైన ద్వేషముతో మావిధులను సక్రమంగా నిర్వర్తించ నివ్వ కుండా ఫిర్యాదులు చేస్తూ అడ్డుకుం టున్నారన్నారు. ఈమేరకు మేము ప్రజలకు ఎటువంటి సేవలు అంద జేయనప్పుడు నెలసరి వేతనం తీసుకోవడం భావ్యం కాదని అందుకే మావాలంటీర్ల ఉద్యోగాలకు రాజీనామా చేయడం జరిగిందని పేర్కొన్నారు.